

సిర్పూర్(టీ): లోనవెల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు




కౌటాల: బాలెపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వసంత్ రావు



చింతలమానేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ డుబ్బుల నానయ్య

# కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటా



పేపర్ మిల్లు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, నవంబర్ 6: సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో లారీ చౌరస్తా సమీపంలోని ఫంక్షన్ హాల్లో కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూతపడ్డ పేపర్ మిల్లు తెరిపించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అదే విధంగా కార్మికులను కూడా ప్రభుత్వం కాపాడుతుందని స్పష్టం చేశారు. కార్మికులు కష్టకాలంలో ఏ పార్టీ నాయకులు కనబడలేదని, ఎన్నికల సమయంలో అబద్దపు ప్రచారం చేస్తున్నారని, మాయ మాటలు నమ్మొద్దని హితవు పలికారు. కార్మికులకు చెల్లించాల్సిన డబ్బులు తప్పకుండ చెల్లించడం జరుగుతుందని, ప్రతి కార్మికునికి మిల్లులో తీసుకునే విధంగా చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, పేపర్ మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

సిర్పూర్(టీ), నవంబర్ 6 : మండలంలోని లోనవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. సిర్పూర్(టీ) ఎమ్మెల్యేగా మరోసారి కోనేరు కోనప్పను గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకోచ్చిన పలు సంక్షేమ పథకాలు మ్యానిఫెస్టోను వివరిస్తూ కోనప్పను గెలిపించాలని ఓటర్ల ను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కీజర్ హుస్సేన్, యాదగిరి బ్రహ్మయ్య, సుహేల్, సంతోశ్, సత్యనారాయణ, తుకారం, ప్రసాద్, శ్రీకాంత్, తోట మహేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• కౌటాలలో..**

కౌటాల, నవంబర్ 6: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప గెలుపు కోసం సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మెర్పెల్లి బ్రహ్మయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్క శంకర్‌లు, బాలెపల్లిలో పార్టీ అధ్యక్షుడు ఆదె వసంత్‌రావులు పాతకన్నెపల్లి, బాలెపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, ఎమ్మెల్యే కోనప్ప చేసిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలపై వివరించి రాబో యే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమాల్లో బోదంపల్లి సర్పంచ్ రెడ్డి శంకర్, బాలెపల్లి సర్పంచ్ కుషబ్ రావు, నాయకులు అశోక్, నాందేవ్, తిరుపతి, క్రిష్ణ, రఘు, తదితరులు ఉన్నారు.

**• బీఆర్ఎస్ లో చేరిక..**

కౌటాల : మండలంలోని బోదంపల్లి గ్రామంలోని బీజేపీ , బీఎస్పీ పార్టీలకు చెందిన 60 మంది కార్యకర్తలు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోనప్ప నివాసంలో ఆయన సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, ఎమ్మెలే కోనప్ప సేవలను చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

**• చింతలమానేపల్లిలో..**

చింతలమానేపల్లి, నవంబర్ 6 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో, వాడవాడలా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నానయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో కోనప్పను గెలిపించాలని ప్రజలను కోరారు.

**• బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**

దహెగాం, నవంబర్ 6 : మండలంలోని లగ్గాం గ్రామంలో సోమవారం పలువురు బీఆర్ఎస్‌లో చేశారు. జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామరావు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తనయుడు కోనేరు వంశీలు వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం లగ్గాం,ఐనం గ్రామాల్లో ఇం టింటా ప్రచారం నిర్వహిచి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి కోనప్పను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ కంబగైని సంతోశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేశ్, సర్పంచ్‌లు కొండ్ర అనూష, వెల్కుల జయందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**• పెంచికల్ పేట్‌లో..**

పెంచికల్‌పేట్,నవంబర్ 6: గిరిజన గ్రామాలలో ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులకు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. మండలంలోని గిరిజన గ్రామాలైన కమ్మర్‌గాం, నందిగాం, గుండెపల్లి గ్రామాల్లో పలు గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ, ఇప్పటివరకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలు, మళ్లీ గెలిస్తే చేపట్టే సంక్షేమంపై ప్రజలకు వివరించారు. కోనేరు కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రధాన వీధుల గుండా ఆటపాటలతో మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్‌లు జాజిమొగ్గ శ్రీనివాస్, సంజీవ్, మధునయ్య, సుధాకర్,చంద్రమౌళి, నాయకులు సముద్రా ల రాజన్న, సదాశివ్, బండు, దయాకర్‌గౌడ్, శ్రీనివాస్, బాపురావు, బాపన్న, రాచకొండ కృష్ణ, పుల్లూరి రామన్న, రాజేశ్వర్, భుజంగరావు, యువకులు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్‌లో చేరిన బాబాపూర్ గ్రామస్తులు**

చింతలమానేపల్లి, నవంబర్ 6 : బాబాపూర్ గ్రామానికి చెందిన 30 మంది బీజేపీ, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల నుంచి సోమవారం సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలో వారికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణలోని ప్రతి కుటుంబానికి అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఎంపీటీసీ జాబరి రాజన్న, ధన్‌రాజ్, సర్పంచ్ సోమేశ్, నాయకులు వెంకన్న, భీమేశ్, సూరజ్, శివకుమార్, మహేశ్, ఆకాశ్, శ్రీనివాస్, నారాయణ, రౌతు దేవాజి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం**

బెజ్జూర్, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్పను గెలిపించాలని సోమవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎంగా కేసీఆర్ సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి గత పదేళ్లలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అదే విధంగా మళ్లీ అధికారంలోకి వస్తే కేసీఆర్ భరోసా పథకాలైన ప్రతి తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకార్యం, 400 లకే గ్యాస్ సిలిండర్, పింఛను పెంపు, రైతుబంధు 12 వేలు తదితర వాటి గురించి ఓటర్లకు క్షుణ్ణంగా వివరించారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి కోనప్పను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మానేపల్లిలో కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బాబాపూర్ గ్రామస్తులు



దహెగాం: లగ్గాంలో పార్టీలో చేరిన వారితో జడ్పీటీసీ శ్రీరామరావు, కోనేరు వంశీ

# సీఎం సభను విజయవంతం చేయాలి

**• ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

సిర్పూర్(టీ)/చింతలమానేపల్లి/బెజ్జూర్, నవంబర్ 6 : కాగజ్‌నగర్ మండల కేంద్రంలోని ఎస్పీఎం క్రీడా మైదానంలో ఈ నెల 8న నిర్వహించే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిర్పూర్(టీ) ఎమ్మెల్యే కోనప్ప బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 8న నిర్వహించే కేసీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని, సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విధానాల గురించి ప్రజలకు వివరించి, ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిర్పూర్(టీ): కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

## పోలింగ్ బూత్‌లలో ఏర్పాట్లు పరిశీలన

బెజ్జూర్, నవంబర్ 6 : ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు సోమవారం సూపర్‌వేజర్ అచ్చుత్‌రావు మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల్లో వసతుల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని గబ్బాయి, పాపన్‌పేట, తలాయి తదితర బూత్‌ల్లో బీఎల్‌వోలను కలిసి రిపోర్టులను సేకరించారు. అదేవిధంగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్‌కు అప్లయ్ చేసుకునేందుకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఓటరు జాబితాలను పరిశీలించి మృతుల వివరాల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. బూత్‌ల్లో కరెంట్, నీటి వసతి, ర్యాంప్‌లను పరిశీలించారు. బూత్‌లకు నంబర్‌లు వేయించారు. ఆయన వెంట కార్యదర్శి తుకారాం, బీఎల్‌వోలు ఉన్నారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు

చింతలమానేపల్లి, నవంబర్ 6 : జిల్లా ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు రణవెల్లి గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించి 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని చంగునబాయిపై కేసు నమోదు చేశారు. అలాగే కిరాణా షాపుల్లో తనిఖీ చేయగా చిప్ప చిరంజీవి షాపులో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు.